కథానిక

# "కఠిన సత్యం"

## —డాక్టర్ అల్లూరి రాజకుమారి

రావుకి సడన్‌గా కడుపులో నెప్పి వచ్చింది. బాధతో మెలికలు తిరిగి పోతున్నాడు. భార్య లీలకు ఏమీ తోచ లేదు. గాబరాగా ఫామిలీ ఫ్రెండ్, సర్జరీ ప్రొఫెసరూ అయిన చౌదరిగారికి ఫోనుచేసింది. ఆ రాత్రి పన్నెండు గంటల సమయంలోకూడ కబురందగానే వచ్చేశాడు డాక్టర్ చౌదరి.

"ఎప్పటి నుండి నెప్పి? వామిటింగ్స్ అవుతున్నాయా? టెంపరేచర్ వున్నట్టుందే। డిన్నర్ ఏం తీసుకున్నారు? నెప్పి ఎటువైపు ఎక్కువగా వుంది? కుడి వైపునా?" పొట్టనొక్కుతూ అడిగాడు. కుడివైపు నొక్కగానే కెవ్వుమని అరిచి గిలగిల్లాడిపోతున్నాడు రావు. లీలకు కళ్ళు నీళ్ళు తిరిగాయి.

"ఇది ఎక్యూట్ అపెండిసైటిస్ వెంటనే ఆపరేషన్ జరగాలి. పరీక్ష పూర్తి చేస్తూ అన్నాడు డాక్టరు.

గుండె బేజారయ్యింది లీలకు, అపెండిసైటిస్ అంటే ఇరవైనాలుగ్గంటలలో ఆపరేషన్ జరగాలంటారు కదూ। ఇప్పుడేం చెయ్యాలి పెద్దవాళ్ళెవరు దగ్గరలేరు. తల్లిదండ్రులూ, అత్తమామలూ, ఎవరీ స్వగ్రామంలో వారున్నారు. అన్నదమ్ములూ, అక్కచెల్లెళ్ళూ బావగార్లూ ఉద్యోగరీత్యా తలొకఊర్లోనూ ఉన్నారు. ఇక్కడ తనకెవరున్నారు? కన్నీళ్ళు పెట్టుకుంది.

'అదేమిటమ్మా। అపెండిసైటిస్‌కేస్‌కే అంత భయమా? మరేం ఫరవాలేదు. కానీ వెంటనే ఆపరేషన్ జరగాల. తొందరగా రెడీఅవ్వండి రావుని తీసుకు వెళదాం' నచ్చచెబుతున్నట్టుగా అన్నాడు డాక్టరు.

"డాక్టర్‌గారూ। నాకుచాలా భయంగా వుంది పోనీ మావాళ్ళు వచ్చే వరకూ ఆగకూడదూ। అమ్మో। ఆపరేషనంటే నేనొక్కదాన్నే ఏంచెయ్యను.? నాకసలే భయం" గుండెలమీద చెయ్యి వేసుకుంటూ అందిలీల

"బాగుందమ్మా। ఇప్పుడు ఎమర్జన్సీ అంటే మావాళ్ళువచ్చేవరకూ ఆగమంటా రేమిటి. ఏ మాత్రం ఆలస్యం చేసినా ప్రమాదం. అయినా మేమంతా లేమా? మీ వాళ్ళకి కబురుచేద్దాం ముందు మీరు కదలాలి" విసుగుదాచుకుంటూ హెచ్చరిస్తున్నట్టుగా అన్నాడు డాక్టరు.

గబాగబా ప్యూన్ని పిలిచి తనవాళ్ళ అడ్రెస్‌లు, ఫోన్‌నెంబర్లుయిచ్చి రావుతో కలసి డాక్టరు కారులో కూర్చుంది లీల.

రావుని స్ట్రెచర్‌మీద వార్డులోకి తీసుకవెళ్ళారు. స్పెషల్‌రూము ఒక్కటి కూడా ఖాళీలేదు. ఇకచేసేదేంలేక జన

రల్ వార్డులో నే ఒక మూలగావున్న బెడ్ ఎలాట్ చేశారు. అయినా ఉన్న వాళ్ళకి జనరల్‌వార్డులో నే స్పెషల్‌రూం తయారయిపోతుంది. చీఫ్ స్వయంగా వచ్చి అడ్మిట్ చేయడంలో వార్డ్‌బోయ్ డ్యూటీ నర్స్ చకచకా పనులు చేస్తున్నారు. రావు మంచం చుట్టూ స్క్రీన్ స్టాండ్ పెట్టారు. సెలైన్ స్టార్ట్‌చేసి ఆపరేషన్‌కి రెడీచేశారు. థియేటర్ నర్స్‌కి, అనస్థటిస్ట్‌కి మెమోస్ వెళ్ళాయి.

తెలతెలవారుతుండగా ఆపరేషన్ పూర్తయి రావుని మళ్ళీ బెడ్ మీదకు మార్చారు. ఒక చేతికి సెలైన్ ట్యూబ్ ముక్కులో రైల్స్ ట్యూబుతో అచేతనంగావున్న రావుని చూసి లీల భోరుమని ఏడుపు ప్రారంభించింది. డ్యూటీనర్స్ గబగబా లీలను రూమ్‌లోపలికి తీసుకు వెళ్ళింది. డ్యూటీ అసిస్టెంటు డ్యూటీ హౌస్‌సర్జను బి.పి పల్సుచూసుకుంటూ అక్కడే వున్నారు.

కబురందగానే డైరెక్టుగా టాక్సీవేసుకుని తెల్లవారేటప్పటికి వచ్చేశారు. అటు తల్లిదండ్రీ ఇటు అత్తమామలూ, రావడమే హాస్పిటల్‌కి వచ్చేశారు. అప్పటికే రావుకి ఆపరేషన్ అయి పరిస్థితిసంతృప్తికరంగా వుండడంలో బలవంతంమీద లీలను తీసుకుని యింటికివెళ్ళారు లీల తల్లీ, తండ్రీ, రావుతల్లి దండ్రులిద్దరూ రావుని చూసుకుంటూ అక్కడే వుండిపోయారు.

ఇల్లుచేరగానే లీల స్నానంచేసి గబగబా రెడీయై తండ్రి కాసేపు విశ్రాంతి తీసుకొమ్మన్నా తను వినిపించుకోకుండా మళ్ళీ హాస్పిటల్ చేరింది.

నాలుగైదు రోజులు గడిచాయి. రావు సంతృప్తికరంగా కోలుకుంటున్నాడు. ఆ రోజే తేలిగ్గా ఆహారం యిచ్చారు. లీల ఒక్క క్షణం అతని మంచం దగ్గరనుంచి దలి పెట్టడంలేదు. అందరూ వచ్చి లీలకు ధైర్యంచెప్పి వెళ్ళిపోతున్నారు. ప్రతి పూటా ఎవరోఒకరు బలవంతంగా పెడితే కానీ భోజనమైనా చేయటంలేదు. అత్తగారు కోడలికి తన కొడుకుపైగల ప్రేమకుమురిసిపోతుంది. సరిగ్గా ఆహారం తీసుకోమని కోడలిని మందలిస్తోంది. జనరల్ వార్డులో వుండవలసి వచ్చినందుకు విసుక్కుంటూ, తిట్టుకుంటూ రోజులు లెక్కపెట్టుకుంటూ గడుపుతున్నారంతా.

"పెద్దమ్మా! పెద్దమ్మా!" స్టాఫ్ నర్స్ వరండాలోకి వచ్చి బిగ్గరగా అరిచింది

"వస్తున్నానమ్మా" ప్రక్కవార్డులో నుండి పరుగున వచ్చిందో నలభై య్యేళ్ళ మనిషి.

"ఏమిటి పెద్దమ్మా! ఎన్నిసార్లు చెప్పినా బుద్ధిలేదేంనీకు! ఆ మంచం మీద మనిషినలా వదిలేసి నీ యిష్టం వచ్చినట్లు షికార్లు కొడుతున్నావ్. ఆ సెలైన్‌చూడు ట్యూబులూ జై ఎలా కారిపోయిందో ఈ సారి మంచం వదలి కనిపించు నీ పని చెప్తాను. స్టాఫ్‌నర్సు గదమాయించగా అంటూ తన సీటుదగ్గ వెళ్ళిపోయింది.

" ఈ దిక్కుమాలినోడు చచ్చిపోయినాబాగుండేది దేముడో! ఈడి జబ్బు నా చావుకొచ్చింది నాయనోయ్! బిగ్గరగా ఏడుస్తూ విసురుగా వాడి చెయ్యి

కదలకుండా పట్టుకుని డబ్బుమని నేల మీద కూర్చుంది పైడమ్మ. స్టాఫ్ విసురుగా బైటకువచ్చి " ఛీ! నో ర్మ యో" గర్జి చినట్టు అనే సరికి టక్కున నోరు మూసుకుని కళ్లు తుడుచుకుంటూ కూర్చుంది.

వింటున్నలీల, అత్తగారు లలితమ్మ కొయ్యబారిపోయారు పైడమ్మ మాటలకు. లీల కుతూహలంతో పైడమ్మ భర్త వివరాలడిగింది.

పైడమ్మ భర్త నారయ్యకు క్రింది దవడమీద కాన్సర్ వచ్చింది. ( Hemi - Mandibulectomy ) హెమీ మాండి బులెక్టమీ చేశారు. వారంరోజులనుండి షాక్‌లోనేవున్నాడు అతని కండిషన్ అసలేమీ బాగలేదు ఎప్పటికప్పుడు బ్లడ్, సెలైన్ ఎక్కిస్తూనే వున్నారు. ఆఖరికి ఇంజక్షన్స్ చేసినచోట కూడా ఇన్‌ఫెక్ట్ అయిపోయింది

"ఏమిటమ్మాయీ! అలా మాట్లాడతావు? కట్టుకున్నవాడు యింకా చావలేదని ఏడుస్తున్నావా? అలా ఏడుస్తుంటే అతనింకేం బాగుంటాడు. భర్తని జాగ్రత్తగా చూసుకుంటూ పసుపు కుంకుమ నిలబెట్టమని దేముడ్ని కోరుకోవాలి. మా కోడల్ని చూడు. వాడి ప్రక్క ఒక్క నిముషమైనా వదిలిపెడుతోందా? అన్నీ దగ్గరుండి చూసుకుంటోంది". లలితమ్మ చావస్తంగా పాతివ్రత్యధర్మాన్ని ఏకరువు పెడుతోంది.

"చాల్లేవమ్మా! మహా చెప్పొచ్చావ్" కళ్ళు తుడుచుకుంటున్న పైడమ్మ నిరసనగా అంది "పూట పూటా నాకూ ఎవరైనా అన్నం తెచ్చిపెట్టి బ్రతిమాలి పెడితే, నేను మా ఆయనకి యింతకంటే బాగానే సేవ చేయగలను" వ్యంగ్యంగా అని అంతలోనే భోరుమని ఏడుపు ప్రారంభించింది.

"మీకేంతల్లీ కలిగిన మా రాజులు మా పాట్లు మీకేం అర్థమవుతాయ్. వారంరోజులైంది నేను అన్నంతిని. మొన్నటిదాకా కుళాయినీళ్ళతోనే కడుపు నింపుకున్నాను. మొన్నటినుండి రోజూ మధ్యినేళ అల్లా వార్డులోకిపోయి వాళ్ళు తినేసిన పళ్ళాలలో అన్నం దేవుకుని తింటున్నాను కాస్త పక్కకెల్తే పాలు నర్సమ్మ గయ్యిమంటోంది. టీ తాగుదామన్నా నాదగ్గర ఎర్రని ఏగానిలేదు. మరి నేను ఎలా బ్రతుకుతాననుకుంటున్నారు. పోనీ యీడైనా బతికి బట్టకడతాడా అందే అంటే ఆ ఆశలేదు. ఈడు చస్తే నాపొట్ట పోసుకోడానికి నాకెలాగా వుంటుంది ఈడుచచ్చినోడుకాదు, బతికినోడుకాదు. మధ్య యిదంతా నా చావు కొచ్చింది." అంటూ బోరుమనిఏడ్చింది.

లీల నిర్ఘాంతపోయి అలానేకూర్చుండి పోయింది. తను ఎత అదృష్టవంతురాలు. భర్తమీద అభిమానం, ప్రేమవెల్లడించుకోగల అవకాశం దొరికింది. పాప మావ్యక్తికి భర్తమీద ప్రేమకంటే ఆకలి మంటలే ఎక్కువ. ఎంతటి కఠినసత్యం. తను అంతవరకూ ఇద్దరూ కష్టపడి సంపాదించినదంతా ఏదో బ్రతుకుతాడనే ఆశతో ఈ ఇరవైరోజులనుండి ఖర్చు పెట్టేసివుంటారు. ఇక డబ్బూ లేదు, భర్త బ్రతుకుతాడనే ఆశలేదు. తనుబైటికి వెళ్ళి కూలీచేసుకునే అవ

కాళమూ యుప్పల్లోలేదు.   ఏ బాధ అయింది.
నైనా వెలిబుచ్చడానికైనా ఆర్థికస్థితి "ఉన్నవాళ్ళ బాధ అగాధ సముద్రం
ఎంత ముఖ్యమో లీలకు కళ్ళకు కట్టినట్టు లేని వాళ్ళ బాధ అగ్ని పర్వతం"

---

## ముందు చూపు

భూమి తనచుట్టూ తను తిరుగుతూ
తనశరీరం కొంత మండుతున్నా
భగభగ మండే సూర్యునిచుట్టూ
పరుగెత్తుతూనే ఉంటుంది
మొత్తంశరీరంలో వసంతాన్ని నింపడానికి

ప్రియుడు
తన మనసును కొంత చీకటి
ఆవరించుకుంటున్నా
బెట్టుసరిచేసే ప్రియురాలి చుట్టూ
తిరుగుతూనే ఉంటాడు
జీవితమంతా వెలుగు నింపుకోడానికి

ప్రజలు
తమలో కొందరి జీవితాలు
ఆహుతి అవుతున్నా
ఆగకుండా ప్రజ్వరిల్లే విప్లవంకోసం
ఎగబడుతూనే ఉంటారు
అందరి జీవితాలు
ఆహుతికాకుండా ఉండడానికి.

— సుంకిరెడ్డి నారాయణరెడ్డి

## తలలు

చెదరిన
పుట్టనుండి
బెదరిన చీమలు
పరుగులెత్తినట్లు
లేమికొలిమినుండి
ఆకలిపొగలెగబడినప్పుడు
ఆకలి తీర్చలేని
మంచినీళ్ళుకూడా
అసహాయతతో
మెడబడతాయి.
తడబాటులో
పొలమారిందని
మీతలలమీద మీరే
బాదుకుంటున్న
అన్నార్తుల్లారా!
బాదవలసిన తలలు
వేరేఉన్నాయని
తెలుసుకునేదెప్పుడు ?

— శిఖామణి